# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శనివారం 25, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :299 | పేజీలు :06


## కమలం గూటికి కరీంనగర్ మేయర్



- బీజేపీలో చేరిన సునీల్‌రావు
- కండువా కప్పి ఆహ్వానించిన కేంద్రమంత్రి బండి సంజయ్

04

## రేపు హనుమకొండ, జనగామ జిల్లాకు పొంగులేటి



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం హనుమకొండ, జనగామ జిల్లాల్లో పర్యటించనున్నారు. హసన్‌పర్తి మండలం పెంబర్తి, జనగామ మండలం ఎర్రకుంట తండాలో జరిగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, న్యూ రేషన్ కార్డుల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.

–అక్షరదర్బార్, హనుమకొండ



## రూ.లక్షకు 4 లక్షలు!

- నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు
- ఎనిమిది మందిని అరెస్ట్‌చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

04

రూ.1 లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసీ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి భారీ మొత్తంలో అసలు నోట్లు రూ.38 లక్షల 84 వేల నగదుతోపాటు, 21 లక్షల రూపాయల నకిలీ కరెన్సీ, నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలు, కారు, ఆటో, తొమ్మిది సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మణికాల కృష్ణ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ఎర్రగొల్ల శ్రీనివాస్ (ఎల్కతుర్తి), బిజిని వేముల వెంకటయ్య (కర్నూలు) దరామ్సోత్ శ్రీను (భద్రాద్రి) తేజావత్ శివ (భద్రాద్రి) గుగులోత్ వీరన్న(భద్రాద్రి) , ఉడుత మల్లేష్ (ఎల్కతుర్తి), ఎర్రగొల్ల అజయ్ (హుజూరాబాద్)కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు.

- అక్షరదర్బార్, హన్మకొండ

## మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన



- రేపటితో ముగియనున్న పాలకవర్గాల గడువు
- 27 నుంచి స్పెషలాఫీసర్ల చేతుల్లోకి పగ్గాలు
- ఉమ్మడి జిల్లాలో ఎనిమిది పురపాలికలు..
- ఇప్పటికే స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల పాలన
- ఎన్నికలపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు

03

మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం రేపటితో ముగియనుంది. 2020 జనవరి 27న పాలకవర్గాలు కొలువుదీరగా ఈనెల 26తో గడువు ముగుస్తోంది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించనందున బల్దియాల్లో 27 నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలుకానుంది. ఇందుకు సంబంధించి పురపాలకశాఖ ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతోంది. పురపాలికల్లో కమిషనర్లను ప్రత్యేక అధికారులుగా కొనసాగిస్తారా..? ఆర్డీవోలకు బాధ్యతలు అప్పగిస్తారా..? అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో మొత్తం 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవల కొత్తగా 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి




## నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

- హెల్మెట్ తప్పక ధరించాలి
- ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి
- మంత్రి కొండా సురేఖ


03



## ఎన్నిండ్లు కట్టించారు ?

- ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారు ?
- పదేళ్లలో ఒక్క వాగ్దానమైన నెరవేర్చారా ?
- ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు
- బీఆర్ఎస్ నేతలపై ఫైర్

02



## దామోదర్ సేఫ్

- మావోయిస్టు నేత బడే చొక్కారావు చనిపోలేదు
- పోలీసులు నకిలీ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు
- జనాల్లో అయోమయం సృష్టించేందుకు ప్రయత్నం
- ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు ఆరాచకం
- మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి సమత

03

మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ బతికే ఉన్నాడని మావోయిస్టులు పేర్కొన్నారు. ఈమేరకు మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి సమత పేరుతో శనివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ మృతి చెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. – అక్షరదర్బార్, వరంగల్

## రేపటి నుంచే నాలుగు పథకాలు

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ప్రారంభం

02




# అఫీషియల్ స్యాండ్ మాఫియా..!

## మహదేవపూర్ మండలంలో ఇసుక క్వారీల ఇష్టారాజ్యం

- సంబంధిత అధికారి ఉన్నా లేనట్టే
- ఓవర్ లోడ్, ఎక్స్ ట్రా బకెట్, లోడింగ్ ఛార్జీల పేరుతో వసూళ్ల దందా
- కాంట్రాక్టర్ల చేతుల్లో సంబంధిత అధికారులు
- కనీస నిబంధనలు పాటించని వైనం
- కలెక్టర్ దృష్టి సారించేనా..?

అక్షర దర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో అఫీషియల్ గా స్యాండ్ మాఫియా రాజ్యమేలుతున్నది. ఇసుకను ఇష్ట మొచ్చినట్లుగా తవ్వుతూ అడ్డగోలుగా తరలిస్తున్నారు. నిబంధనలకు నిలువునా పాతరేస్తూ ఇష్టారీతిన ఇసుక బిజినెస్ ను నడిపించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రశ్నించే ఎంతటి వ్యవస్థనైనా సరే వింటే మేనేజ్ చేసుకోవడం వినకుంటే బెదిరించి వినేలా చేసుకోవడం అక్కడ పరిపాటిగా మారిందట. అయితే దీన్ని కంట్రోల్ చేయాల్సిన సంబంధిత అధికారులు కాస్తా వారు కురిపించే అప్యాయత ఆమ్యామ్యాలకు కరిగిపోతుండడం గమనార్హం. ఇంతలా ఇసుక రీచులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు మహదేవపూర్ మండలంలో రెచ్చిపోతుండగా వారికి సంబంధిత ఆయా శాఖల అధికారులు వంతు పాడుతున్న తీరు బహిరంగ సత్యమనే చెప్పుకోవచ్చు.కాగా క్వారీల కాంట్రాక్టర్లు ఎక్స్ట్రా బకెట్,ఓవర్ లోడ్, లోడింగ్ ఛార్జీల పేరుతో నిలువునా దోచుకుంటుండగా ఇసుక లారీల ఓనర్లు కుదేలవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఇసుక కు రేటు లేకపోగా తక్కువ ధరకైన సరే లారీలను నడిపించుకోవాలంటూ కాంట్రాక్టర్ల దౌర్జన్యాన్ని తట్టుకుంటూ తల్లడిల్లిపోతున్నారు. కాంట్రాక్టర్లు మాత్రం రోజుకు లక్షల్లో సంపాదించుకుంటూ ఆ మండలంలో తమ ఆధిపత్యాన్ని చాటుకుంటున్నట్లుగా సమాచారం.

### ఆ అధికారి ఉన్నా లేనట్టే!

మహదేవపూర్ మండలంలో బొమ్మాపూర్ –1, ఎలికేశ్వరం–2, అన్నారం, పూసుకుపల్లి–1, పూసుకుపల్లి –2, పూసుకుపల్లి–6, విలాసాగర్–3, పల్గుల–7, పల్గుల–11ల పేరుతో ఇసుక రీచులు నడస్తున్నాయి. అయితే ఈ రీచుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సక్రమంగా సాగాల్సిన రీచుల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు అన్నీ తామై అక్రమార్జనలో దర్జాగా దౌర్జన్యం చేస్తూ క్వారీలు నడిపించుకుంటుండగా పట్టించుకోవాల్సిన సంబంధిత శాఖల్లో ముఖ్యమైన శాఖకు చెందిన ఆ అధికారి ఉన్నా లేనట్లుగా వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ అధికారి ఒక్కరోజైన ఓ క్వారీకి వెళ్లి తనిఖీలు చేసిన దాఖలాలు లేవని కాంట్రాక్టర్లు ఏం చేబితే అదని ఎలా చెబితే అలా నడుచుకోవడం ఆయన విధిగా వ్యవహరిసస్తాడట. ఏదైనా క్వారీ గురించి ఎవరైనా కంప్లైంట్ చేస్తే కనీసం పట్టించుకోకపోగా ఇక్కడంతా నాతో పాటు అందరికీ "మామూలే"నని ఎటకారపు సమాధానమిస్తాడనే పేరు ఆ సారు సొంతమట. ఇలా ఆ అధికారి షాడో కాంట్రాక్టర్ గా మారి క్వారీలను తన సొంత క్వారీల్లా భావించుకుని వంతు నిలుస్తున్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కాగా ఎన్నడూ లేని విధంగా ఈ లోడింగ్ ఛార్జ్ లు ఏంటి సార్ అని అడిగితే లారీ ఓనర్లు అడిగితే మూమూళ్లు అందరికీ ఇవ్వాలి కదా అందుకే లోడింగ్ ఛార్జ్ అంటూ ఓపెన్ గానే ఆ అధికారి మాట్లాడుతుంటాడనే టాక్ ఉంది. అయితే ఈ లెక్క ప్రకారం మండలంలో ఇంతలా అక్రమార్గంలో నడుస్తున్న ఆయా క్వారీల్లో ఆ సంబంధిత అధికారి వాటా ఎంతో ఊహకే వదిలేయొచ్చని పలువురు పలు లెక్కలతో పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

### - వంత పాడుతున్న అధికారులు

ఇక ఇసుక క్వారీల కాంట్రాక్టర్ల ధన బలం ముందు మిగతా శాఖల అధికారులు సైతం వంతు పాడుతున్నట్లుగా సమాచారం. క్వారీలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా సరే కాంట్రాక్టర్లు ఫోన్ చేస్తే క్షణాల్లో వాలిపోతుంటారట. ఆ సమస్య నిజమో కాదో అని నిర్ధారించుకోకుండానే కాంట్రాక్టర్ల కు సపోర్ట్ చేస్తూ తమ విధేయతను చాటుకుంటున్నట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్వారీల పరిసర గ్రామాల ప్రజలు ఇసుక లారీలతో ఇబ్బందులు ఏర్పడినప్పుడల్లా అక్కడి క్వారీ ఓనర్లను ప్రశ్నించినట్లయితే ఆ అధికారులు వచ్చి కాంట్రాక్టర్ కు పాజిటివ్ గా మాట్లాడి సెట్ చేసి సమస్యను పరిష్కరించి పోతారని వినికిడి. కాకపోతే ఇందుకుగాను ఫీజు మొహమాటం లేకుండా తీసుకుంటారనే వాదనలు సైతం లేకపోలేదు. ఇలా సదరు క్వారీల కాంట్రాక్టర్లు ప్రతీ శాఖకు చెందిన అధికారులకు మామూళ్లు ఇస్తూ తమ దందాను కొనసాగిస్తుండగా చూస్తూ ఊరుకోవడం సమీప గ్రామాల ప్రజలకు అలవాటుగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### కలెక్టర్ దృష్టి సారించేనా?

గత కొన్ని నెలలుగా ఓవర్ లోడ్పై సీరియస్గా ఉన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ మండలంలో ఇసుక క్వారీల్లో జరుగుతున్న ఓవర్ లోడ్ తతంగంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. గతంలో ఓవర్ లోడ్ వల్ల రహదారులు ఛిద్రమవుతున్నాయని గుర్తించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ పెట్టి మరీ క్లాస్ ఇచ్చారు.అయినా అధికారుల తీరు మారకపోవడంతో యథేచ్ఛగా ఓవర్ లోడ్ ఇసుక లారీలు తిరుగుతున్నాయి.నిత్యం వందల సంఖ్యలో ఓవర్ లోడ్ ఇసుక లారీలు వెళ్తుండగా రహదారులు రైలు పట్టాల వలె దర్శనమిస్తున్నాయి.దీంతో వాటి మీదుగా ప్రయాణిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్న సందర్భాలు మమేకమనే చెప్పుకోవచ్చు.

# రేపటి నుంచే నాలుగు పథకాలు

- సర్వం సిద్ధంచేసిన అధికారులు
- హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ప్రారంభం
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా అమలు
- ముఖ్యమంత్రి రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష
- లబ్ధిదారులకు అన్యాయం జరగొద్దు
- అర్హులందరికీ అందిస్తామన్న మంత్రులు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26న నాలుగు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనుంది. తెలంగాణ రైతాంగం, ప్రజలు ఎదురుచూస్తున్న రైతు భరోసా.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సంక్షేమ పథకాల అమలుపై మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా అమలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగవద్దని స్పష్టంచేశారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

### ఒక్కో పథకానికి ఒక్కొక్కరు ..

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపే (జనవరి 26న) ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తామన్నారు. వీటితోపాటు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఒక్కో పథకానికి ఒక్కొక్కరు చొప్పున నలుగురు అధికారులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం సమీక్షకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రులు వెల్లడించారు. జనవరి 26న లాంఛనంగా పథకాలు ప్రారంభిస్తామని చెప్పామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి అర్హత కలిగిన లబ్ధిదారుల వద్ద దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఆదివారం ( జనవరి 26) రాష్ట్రంలో రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభిస్తామని వెల్లడించారు.

# ఎన్ని ఇండ్లు కట్టించారు..?

- ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారు ?
- పదేళ్లలో ఒక్క వాగ్దానమైనా నెరవేర్చారా ?
- ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు
- బీఆర్ఎస్ నేతలపై ఫైర్

అక్షరదర్బార్, హన్మకొండ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న మీరు ఎందుకు రెండు పడకల ఇళ్లను అందించలేకపోయారని ప్రశ్నించారు. మీరున్న పదేళ్లలో ఎంత మందికి ఇళ్లు ఇచ్చారు? ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారని నిలదీశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అంటున్న బీఆర్ ఎస్ నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 3వ స్థానం కల్పించారని,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని అని పేర్కొన్నారు. సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ నగరానికి వచ్చి ప్రతి ఏటా వరంగల్‌కు ఇస్తామన్న రూ. 300 కోట్ల నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. ఉనికిని చాటే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు రానున్న రోజుల్లో భూస్థాపితం కావడం తథ్యం అన్నారు. ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని, మాజీలంతా పోలీసుల మీద నమ్మకం లేదనడం సిగ్గుచేటన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన

- రేపటితో ముగియనున్న పాలకవర్గాల గడువు
- 27 నుంచి స్పెషలాఫీసర్ల చేతుల్లోకి పగ్గాలు
- ఉమ్మడి జిల్లాలో ఎనిమిది పురపాలికలు..
- ఇప్పటికే స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల పాలన
- ఎన్నికలపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: మున్సి పల్ పాలకవర్గాల పదవీకాలం రేపటితో ముగియనుంది. 2020 జనవరి 27న పాలకవర్గాలు కొలువుదీరగా ఈనెల 26తో గడువు ముగుస్తోంది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించనందున బల్దియాల్లో 27 నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలుకానుంది. ఇందుకు సంబంధించి పురపాలకశాఖ ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతోంది. పురపాలికల్లో కమిషనర్లను ప్రత్యేక అధికారులుగా కొనసాగిస్తారా..? ఆర్డీవోలకు బాధ్యతలు అప్పగిస్తారా..? అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో మొత్తం 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవల కొత్తగా 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

### పాతవి తొమ్మిది.. కొత్తవి రెండు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 9 మున్సిపాలిటీలున్నాయి. హనుమకొండ జిల్లాలో పరకాల, వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, నర్సంపేట, మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి, జనగామ జిల్లాలో జనగామ మున్సిపాలిటీలున్నాయి. వీటికి తోడు మానుకోట జిల్లాలో కేసముద్రం, జనగామ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇటీవల గెజిట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. జీడబ్ల్యూఎంసీ మినహాయిస్తే.. 8 పురపాలికల్లో మొత్తం 8 మంది చైర్మన్లు, 8 మంది వైస్ చైర్మన్ల ఐదేళ్ల పదవీకాలం ఆదివారంతో తీరనుంది. ఆ మరుసటి రోజు వీరంతా మాజీలుకానున్నారు. గణతంత్ర దినోత్సవం కావడంతో ఆ ఒక్కరోజు మున్సిపాలిటీ కార్యాలయాల్లో చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించనున్నారు.

### ఎన్నికలెప్పుడో..?

పాలకవర్గాల గడువు ముగియనున్న నేపథ్యంలో మున్సిపాలిటీలకు ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా జరుగుతున్నది. ఒక దశలో జనవరి రెండో వారంలో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రచారం జరిగింది. ఇప్పటికే చాలాకాలంగా పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తున్నది. ముందుగా వాటికి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరముంది. మరోవైపు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని బీసీలు తేల్చిచెబుతున్నారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి సమర్పించిన తర్వాతే రిజర్వేషన్లపై స్పష్టతరానుంది. ఈక్రమంలోనే మున్సిపాలిటీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

**ప్రత్యేక పాలన**

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 1,688 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2018లో ఉమ్మడి జిల్లాలో 1,060 పంచాయతీలు మాత్రమే ఉండేవి. కేసీఆర్ ప్రభుత్వం 500 జనాభాకన్నా మించి ఉన్న తండాలను కూడా పంచాయతీలుగా మార్చడంతో వాటి సంఖ్య 1,688కి పెరిగింది. ప్రస్తుతం హనుమకొండ జిల్లాలో 208, వరంగల్ జిల్లాలో 323, జనగామ జిల్లాలో 281, మహబూబాబాద్ జిల్లాలో 461, ములుగు జిల్లాలో 174, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 241 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ మొత్తం 1,688 పంచాయతీల్లో 83 మేజర్ గ్రామ పంచాయతీలు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పనర్విభజన ఫలితంగా వాటి పరిధిలో అంతకుముందున్న గ్రామ పంచాయతీల సంఖ్యలో మార్పులు జరిగాయి. హనుమకొండ జిల్లాలో పెరగ్గా వరంగల్ జిల్లాలో తగ్గాయి. గత ఫిబ్రవరి 1 నుంచి పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో పల్లెల్లో పాలన అధికారుల చేతుల్లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. అదేవిధంగా జూలై 4 నుంచి జిల్లాలోని అన్ని మండల, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలన మొదలైన సంగతి విధితమే. తాజాగా ఈ జాబితాలో మున్సిపాలిటీలు కూడా చేరనుండంతో ఇక గ్రామ స్థాయి నుంచి పట్టణాల దాకా పాలన పగ్గాలు మొత్తంగా అధికారుల చేతుల్లోకి వెళ్లనున్నాయి.**




స్కూటీ నడుపుతున్న మంత్రి కొండా సురేఖ

# నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

- హెల్మెట్ తప్పక ధరించాలి
- ట్రాఫిక్ నియమాలను పాటించాలి
- మంత్రి కొండా సురేఖ

అక్షరదర్బార్, వరంగల్: రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ప్రజల నిర్లక్ష్యంతోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. రోడ్డ భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోచమ్మ మైదానం నుండి ఎంజీఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీని సీపీ అంబర్ కిషోర్ ఝూతో కలిసి ప్రారంభించారు. స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడిపారు. మీడియా ప్రతినిధులకు హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న మంత్రి

మంత్రి కొండా సురేఖ తన మానవీయ హృదయాన్ని మరోసారి చాటుకున్నారు. ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొని హన్మకొండకు తిరిగి వస్తున్న క్రమంలో జక్కలొద్ది క్రాస్ రోడ్డు (ఉర్సు గుట్ట) వద్ద యాక్సిడెంట్ జరగడంతో కాన్వాయ్ లోని పోలీసు వాహనంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను ఎంజీఎం హాస్పిటల్‌కు పంపించారు.

# దామోదర్ సేఫ్

- మావోయిస్టు నేత బడే చొక్కారావు చనిపోలేదు
- పోలీసులు నకిలీ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు
- జనాల్లో అయోమయం సృష్టించేందుకు ప్రయత్నం
- ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం
- మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి సమత

అక్షరదర్బార్, వరంగల్: మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ బతికే ఉన్నాడని మావోయిస్టులు పేర్కొన్నారు. ఈమేరకు మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి సమత పేరుతో శనివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ మృతి చెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మరణించారని వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ మండిపడింది. జనవరి 16, 17 వ తేదీల్లో 8 వేల మంది భద్రతా బలగాలతో 4 గ్రామాలపై దాడులకు పోలీసులు పాల్పడ్డారని పేర్కొంది. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించింది. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది.

# సీతక్క స్టెప్పులు

- డీజే టిల్లు పాటకు స్టెప్పులేసిన మంత్రి
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- ములుగులో ఉత్సాహంగా 3కే రన్




అక్షరదర్బార్, ములుగు: నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీగా ఉండే మంత్రి సీతక్క.. విద్యార్థులతో కలిసి సరదాగా గడిపారు. విద్యార్థులతో కలిసి డీజే టిల్లు పాటకు స్టెప్పులేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. సీతక్క డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ములుగులో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. యువతీయువకులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి 3K రన్ నిర్వహించారు. ఈ 3K రన్ ప్రారంభానికి ముందు సీతక్క డీజే టిల్లు పాటకు డ్యాన్స్ చేశారు. అక్కడున్న యువతీ యువకుల్లో ఆమె జోష్ నింపారు. సీతక్క డ్యాన్స్‌కు ఫిదా అయిన యువకులు ఈలలు, చప్పట్లతో అభినందించారు. ఇదిలా ఉంటే.. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పుచేస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. సస్పెన్షన్ తో పాటు సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తామని హెచ్చరించారు.

శనివారం
25.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




వివరాలు వెల్లడిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

# రూ.లక్షకు రూ.4 లక్షలు!

- నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు
- ఎనిమిది మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: రూ. 1 లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసీ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి భారీ మొత్తంలో అసలు నోట్లు రూ. 38 లక్షల 84 వేల నగదుతోపాటు, 21 లక్షల రూపాయల నకిలీ కరెన్సీ, నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, కారు, ఆటో, తొమ్మిది సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మణికాల కృష్ణ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ఎర్రగొల్ల శ్రీనివాస్ (ఎల్కతుర్తి), బిజిని వేముల వెంకటయ్య (కర్నూలు) దరావ్నోత్ శ్రీను (భద్రాద్రి) తేజావత్ శివ (భద్రాద్రి) గుగులోత్ వీరన్న(భద్రాద్రి) , ఉడుత మల్లేష్ (ఎల్కతుర్తి), ఎర్రగొల్ల అజయ్ (హుజూరాబాద్)కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు.

## సులువుగా సంపాదించేందుకు స్కెచ్

ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా వచ్చే అదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని స్కెచ్ వేశాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమైన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైనా లక్ష రూపాయలు ఇస్తే వారికి డ్రమ్ములోని డబ్బు రెండింతలు ఇస్తానని, అలాగే లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండో హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయమవడంతో శ్రీనివాస్ తాను అనుకున్న ప్లాన్ అమలు చేశాడు. పాల్వంచ అడవిలో ముందుగానే అసలు, నకిలీ నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయల నోట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పది లక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. కానీ తనకు డబ్బును హనుమకొండకు తీసుకవచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడైన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు.

## నిందితుడిపై గతంలోనూ కేసులు

నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్న కేయూసీ అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు చిక్కారు. అనుమానస్పదంగా కనిపించడంతో ముఠా సభ్యులందరినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనిఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతోపాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్ల కాగితాలను గుర్తించారు. పోలీసులు అదుపులోని తీసుకొని విచారించగా నిందితులంతా నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కలిసి తెల్ల కాగితాలపై ఐదు వందల నోటు ముద్రించి పలుమార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వీఎం బంజర, లక్ష్మీదేవిపేట పోలీస్ స్టేషన్‌ల్లో కేసులు నమోదు అయ్యాయి. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసీపీ దేవేందర్ రెడ్డి, కేయూసీ ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగరావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హోంగార్డ్ రాజేందర్‌ను సీపీ అభినందించారు.

# మంద కృష్ణకు షాక్

- ఎమ్మార్పీఎస్ నేతకు చెందిన అక్రమ కట్టడాల కూల్చివేత
- హంటర్ రోడ్డులో 400 గజాలు ఆక్రమించారని ఫిర్యాదులు
- జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించిన బాధితురాలు



అక్షరదర్బార్, హన్మకొండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు చెందిన అక్రమ కట్టడాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. హంటర్ రోడ్డులోని సర్వేనెంబర్ 125 కేలోని 400 గజాలను మందకృష్ణ మాదిగతో పాటు మరో ఇద్దరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని నంబూరి చారుమతి రెండు సంవత్సరాల క్రితం ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు ఆరోపణలు, ఆక్రమణలు నిజమేనని తేల్చి కట్టడాలను కూల్చివేయాలని 2022 సెప్టెంబర్‌లో ఆదేశాలు ఇచ్చారు. రెండేళ్లు దాటినా కూల్చడంలేదని చారుమతి జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో జనవరి 24లోపు నిర్మాణాలను నేలమట్టం చేయాలని హెచ్ ఆర్ సీ ఆదేశించింది. ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని మందకృష్ణ హైకోర్టును ఆశ్రయించగా ఊరట దక్కలేదు. దీంతో మున్సిపల్ సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేయడం చర్చనీయాంశమైంది.

# కమలం గూటికి కరీంనగర్ మేయర్

- బీజేపీలో చేరిన సునీల్ రావు
- కండువా కప్పి ఆహ్వానించిన కేంద్రమంత్రి బండి సంజయ్

అక్షరదర్బార్, కరీంనగర్: కరీంనగర్ మేయర్ సునీల్రావు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరారు. ఈ మేరకు సునీల్రావుకు కేంద్రమంత్రి బండి సంజయ్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ నిధుల విషయంలో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అండగా ఉన్నందువల్ల అభివృద్ధి కొనసాగాలని బీజేపీలో చేరుతున్నట్లు మేయర్ సునీల్‌రావు స్పష్టం చేశారు. అవినీతి అక్రమాల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం తనకు లేదని ఎక్కడ కూడా అవినీతి అవకతవకలు జరగలేదని ఘంటాపదంగా చెప్పగలనని అన్నారు.

- కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయజెండా ఎగురవేస్తాం : మేయర్

ఈ సందర్భంగా మేయర్ సునీల్రావు ఎమ్మెల్యే గంగులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గంగులకు కమీషన్లు ముడితే చాలని పనుల గురించి పట్టించుకోరని విమర్శించారు. కరీంనగర్లో జరిగిన ప్రతి కుంభకోణంలో గంగుల పాత్ర ఉందని సునీల్ మండిపడ్డారు. బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధిని గంగుల ఏనాడు పట్టించుకోలేదని మండిపడ్డారు. నగరాభివృద్ధి ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే తాను ఇంతకాలం మౌనంగా ఉన్నానని స్పష్టం చేశారు. రోడ్లు, చెక్డ్యామ్లు కాంట్రాక్టర్లు అందరూ బినామీలేనని విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్పై కాషాయ జెండా ఎగురవేస్తామని విమరించారు. త్వరలో మరికొందరు కార్పొరేటర్లు బీజేపీలో చేరతారని సునీల్రావు అన్నారు.

# చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్, పరకాల : ఎంతో ప్రాముఖ్యం కలిగిన పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఇసుక, మొరం దందాలు చేసి దోచుకుని, దాచుకున్న వ్యక్తే పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం రోజున పరకాల బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శవయాత్ర, దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనాడు పరకాల అభివృద్ధిపై దృష్టి పెట్టని ధర్మారెడ్డి తన సొంత కాంట్రాక్టుల కోసం ప్రతి గ్రామంలో ఇసుక, మొరం దందా నడిపారని విమర్శించారు.








పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణను సన్మానిస్తున్న కమిషనర్ సుష్మ

# పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు

- నేటితో పూర్తయిన పదవి..
- సహాయ సహకారాలు అందించిన ప్రజలకు కృతజ్ఞతలు.
- పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని శనివారం రోజు ఆత్మీయ వీడుకోలు తీసుకోవడం జరిగింది. పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పాలకవర్గానికి వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పాలకవర్గానికి ముగింపు సమావేశం నిర్వహించి శాలువాలతో సన్మానించడం జరిగింది. తదనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మాట్లాడుతూ పరకాల పట్టణ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి మమ్ములను నడిపించిన పరకాల పట్టణ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. సమావేశ అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపాలిటీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, మున్సిపాలిటీ పాలవర్గం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

# ఔషధ మొక్కల పెంపకం అభినందనీయం

## కాటారం తహశీల్దార్ శ్రీనివాస్

అక్షర దర్బార్, కాటారం: పచ్చని మొక్కలతో ఆహ్లాదం పంచే ప్రకృతి వనంలో ఆరోగ్యానికి ఉపయోగపడే ఔషద మొక్కలను పెంచడం అభినందనీయమని తహశీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ఔషధ మొక్కల పల్లె ప్రకృతి వనంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వనంలో ఔషధ మొక్కలు పెంచడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. మొక్కలు నాటి కాపాడుతున్న నిర్వహణ కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ బానోత్ భాస్కర్ నాయక్, జూనియర్ అసిస్టెంట్లు మధు, సాగర్, నరేష్ నిర్వహణ కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లుకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జిల్లాలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై ఆట పాటలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎన్నికల డ్రామా

## బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ

అక్షర దర్బార్, శాయంపేట : ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎన్నికల డ్రామా అని బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆరోపించారు. మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో బిజేపీ మండల అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాల జాబితాలో నిజమైన అర్హుల పేర్లు లేకపోవడం విడ్డూరంగా ఉందని, త్వరలో అమలు చేయబోతున్న పథకాలు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెట్టిన పథకాలని అన్నారు. కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, సోషల్ మీడియా మండల కన్వీనర్ వనం దేవరాజ్, సీనియర్ నాయకులు కడారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

అక్షర దర్బార్, చెన్నారావుపేట : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని మగ్ధుంపురం గ్రామ శివారులోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చెన్నారావుపేట– నర్సంపేట ప్రధాన రహదారి పై శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... కొత్తగూడ మండలం కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి చెన్నారావుపేట వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామానికి చెందిన జలిగం రంజిత్ కుమార్ చెన్నారావుపేట నుండి నర్సంపేట వైపు వస్తున్నాడు. జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోకి రాగానే చెన్నారావుపేట–నర్సంపేట ప్రధాన రహదారి పై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది తీవ్ర గాయాల పాలైన కుమారస్వామి, రంజిత్ కుమార్ లను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.



# జూపార్క్ కు కొండ గొర్రెలు

అక్షరదర్బార్, మంగపేట: ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి మందలో 2 కొండ గొర్రె పిల్లలు కలిసిపోయాయి. గుర్తించిన కాపరి మంగపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో వీటిని అప్పగించారు. కొండ గొర్రె పిల్లలు చిన్నవి అయినందున పోషణ, రక్షణ నిమిత్తం హన్మకొండలోని కాకతీయ జులాజికల్ పార్కుకు తరలించారు. ఈ విషయాన్ని మంగపేట అటవీ క్షేత్ర అధికారి ఎం అశోక్ కుమార్, డిప్యూటీ అటవీ అధికారి కోటేశ్వర్ తెలిపారు. అటవీ బీట్ అధికారులు ప్రశాంత్ కుమార్, రవీన్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం

## నర్సంపేట ఆర్డీవో ఉమారాణి

అక్షర దర్బార్, నర్సంపేట/దుగ్గొండి/నల్లబెల్లి : ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అన్నారు. శనివారం నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి మండల కేంద్రాలలో జాతీయ ఓటర్స్ డే దినోత్సవం అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నర్సంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పాకాల సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ఆర్డీవో ఉమారాణి, ఏసీపీ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు

# రేపు హనుమకొండ, జనగామ జిల్లాకు పొంగులేటి

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం హనుమకొండ, జనగామ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఆయన ఉదయం హైదరాబాద్ నుంచి 9:30 గంటలకు హైదరాబాద్ లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామానికి చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 1.15 గంటలకు ధర్మసాగర్ మండలంలోని క్యాతంపల్లి, 2.30 గంటలకు జనగామ జిల్లా జనగామ మండలం ఎర్రకుంటతండాకు చేరుకుంటారు. ఈ గ్రామాల్లో జరిగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, న్యూ రేషన్ కార్డుల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## దీక్షకుంట్లలో గ్రామసభ

అక్షర దర్బార్, నెక్కొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభ ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.శనివారం నెక్కొండ మండలంలోని దిక్షకుంట్ల గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా అర్హులైన ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించి అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి

శనివారం
25.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



మాట్లాడుతున్న జర్నలిస్టు సంఘం నాయకులు

# జర్నలిస్టులకి మొదటి విడతలో పథకాలు అందేలా చూడాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నేతలు సతీష్ కుమార్, శ్యామ్**

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేసే విదంగా ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ లు కోరారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు, అన్ని మండలాల్లో పనిచేస్తున్న పాత్రికేయులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అందరికీ వెంటనే ఇండ్లు మంజూరు చేయడం కోసం అధికారులతో పాటు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహక రించి కోరారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అక్షర దర్బార్,శాయంపేట : మండల కేంద్రంలో ఈజీఎస్ నిధులతో 9 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి శాయంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిపాల్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి సమిష్టిగా ముందుకు రావాలని కోరారు.ఈ సీసీ రోడ్డు చిట్టి రెడ్డి మహేందర్ రెడ్డి ఇంటి వద్ద నుండి జగినమ్మ గిర్ని వరకు సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్, ప్రధాన కార్యదర్శి వరదరాజు, సుధాకర్ రెడ్డి, సమ్మిరెడ్డి, ఓదేలు, సాధిక్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

అక్షర దర్బార్,మహాదేవపూర్ :మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి శనివారం జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. అట్టెం రఘుపతిమేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు కాగా గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారి కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు సంబరాతి పోషన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, రాకేష్, రాజేందర్ పాల్గొన్నారు.

# పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన 15 వార్డు పరిధిలోని మిడిదొడ్డి శంకర్ అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందగా శనివారం బిజెపి 15 వార్డు నాయకులు కుక్కల విజయ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.వారి వెంట పరకాల పట్టణ బిజెపి అధ్యక్షులు గాజుల నిరంజన్, నాయకులు మిడిదొడ్డి నరేష్, బూత్ అధ్యక్షులు వెల్దండి హేమంత్, ముత్యాల దేవేందర్, బిజెపి నాయకులు పుట్టా రవీందర్, శ్రీకాంత్, నికిత్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకోం!

- ఇల్లు లేని నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
- ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
- బిఎస్ఎస్, దళిత సంఘ నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం ముందు అర్హులకు న్యాయం జరగాలని విలేకరుల సమావేశంలో బిఎస్ఎస్ మరియు దళిత సంఘ నాయకులు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరికిల్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంపై నమ్మకంతో అధికారాన్ని అప్పచెప్పారని, ఆ తల్లి యొక్క రుణం తీర్చుకుందాం అని ప్రజలంతా ముక్తకంఠంతో ఆమె ఆశయాలను సాధించాలని, అధికారాన్ని అప్పజెప్పడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న నాలుగు గ్యారెంటీ ల అమలులో భాగంగా ఎక్కడ అవకతవకలు జరగకుండా, అసలైన అర్హులకే లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా అన్నారు. కానీ కొన్నిచోట్ల అందుకు భిన్నంగా అసలైన లబ్ధిదారుల పేర్లు కనీసం లిస్టులో కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.విషయంపై స్థానిక ఎంపీడీవోని వివరణ కోరగా ఆ లిస్టు తో మాకు ఎటువంటి సంబంధం లేదు అవి పైనుండి వచ్చాయి అని మాకు తెలియదు అని మండలాధికారి చెప్పడం విడ్డూరమని అన్నారు, ప్రభుత్వ అధికారుల మాట తీరు చూస్తే అర్హులకు అన్యాయం జరుగుతుందని స్పష్టంగా అర్థమవుతుందని తెలియజేశారు.అసలైన అర్హులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, జిల్లా నాయకులు మారపల్లి విజయ్, బాధితులు తుడుం రవీందర్, వరలక్ష్మి, పాపయ్య, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-పరకాల రూరల్ సీఐ రంజిత్ కుమార్**



అక్షర దర్బార్ శాయంపేట : ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని పరకాల రూరల్ సిఐ రంజిత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు రోడ్డు భద్రత పై అవగాహన సమావేశం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. కార్యక్రమంలో శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్, అధ్యాపకులు విద్యార్థినులు తదితెరులు పాల్గొన్నారు

# పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని అమ్మాపురం జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి ముద్దం పెద్దిరెడ్డి–శిరీష దంపతుల తల్లిదండ్రులు ముద్దం సత్తిరెడ్డి–ఎల్లమ్మల జ్ఞాపకార్థం సూరం ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ముద్దం సోమిరెడ్డి చేతుల మీదుగా శనివారం పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మైక్ సెట్ అందజేశారు. అనంతరం పెద్దిరెడ్డి దంపతులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువతే

**ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసాద్**

అక్షర దర్బార్,మహాదేవపూర్:దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని భవిష్యత్తు బాగుండాలంటే ఓటు ద్వారానే సాధ్యమవుతుందని మహాదేవ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. శనివారం జాతీయ ఓటు దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజము దేశ భవిష్యత్తు బాగుండాలంటే 18 సంవత్సరాలు వచ్చిన యువత వెంటనే ఓటు హక్కు నమోదు చేసుకొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అబ్దుల్ ఘని, సమ్మయ్య, సదాశివ్ సదానందం, సంధ్య, శ్వేత, రమాదేవి, శైలజ, పోచయ్య, లక్ష్మణ్, రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి భరోసా..

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మగాని విజయ్ ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం వారిని వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పంటలను నాశనం చేస్తున్న పశువులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని కుదురుపల్లి పరిసర ప్రాంతాల్లో పంట చెలలో పశువులు పడి నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. పశువులు పెంచుకునేవారు ఇష్టం వచ్చినట్లు వదిలేయడంతో పంట చెలలో పడి అవి పంటలను ఖరాబు చేస్తున్నాయని లక్షలాది రూపాయలు వెచ్చించి పంటలు సాగు చేసుకుంటున్న తాము ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు పశువులను పెంచుకునేవారు అడవిలోకి మేతకు పంపాలి లేదా ఇంటి వద్దనే కట్టేసి ఉంచుకోవాలి కానీ ఇష్టం వచ్చినట్లు గ్రామస్తులు వదలడంతో పంట చేలు నాశనం అవుతున్నాయని తాము ఆర్థికంగా చితికి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల ఓనర్లపై చర్యలు తీసుకొని పశువులు పంటచెలలో తిరగకుండా చేయాలని వారు కోరుతున్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ చేయూత

అక్షర దర్బార్,తొర్రూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కి చెందిన మంగళపల్లి (డబ్బ) నర్సయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. పేద కుటుంబానికి సహాయంగా తొర్రూరు మాజీ జెడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పల్లి శ్రీనివాస్ శనివారం 50కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో మంగళపల్లి ఆశయ్య, రాయిశెట్టి ఉపేందర్, రవి, బొక్కల సాయిలు, తోళ్ల కృష్ణ, పల్ల యాకయ్య, చిలుక మల్లయ్య, రాయిశెట్టి రాజశేఖర్, గూడెల్లి దయాకర్, ఈదురు బ్రహ్మయ్య, బండ సుధాకర్, పల్ల నాగరాజు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.